# MUNICIPAL CORPORATION, GUNTUR.

SAFE & HEALTHY ENVIRONMENT INITIATIVES

# నగర పాలక సంస్థ, గుంటూరు

తేది 23-05-2011న గుంటూరు నగర పాలక సంస్థ కమీషనరు శ్రీ కె. సుధాకర్‌గారు నేడు కౌన్సిల్ సమావేశ మందిరము నందు ప్లాస్టిక్ వాడకం నివారణ చర్యలపై పలు స్వచ్ఛంద సంస్థలు, హోల్‌సేల్ వ్యాపారులు మరియు వ్యాపార సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశమును నిర్వహించారు.

సదరు సమావేశము నందు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల నుండి ప్లాస్టిక్ వాడకం వలన నగరంలో ఏర్పడుతున్న కాలుష్యంపై వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా తరపున శ్రీ నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్ధాలు నివారించడానికి అధికారులు అవగాహనా కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకువెళ్ళాలని తెలియజేశారు. నగరంలోని ప్రధాన కాలువలలో ప్లాస్టిక్ వ్యర్ధాలు పేరుకుపోయి మురుగునీరు పారుదలకు ఆటంకంగా మారుతున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని, అంతేకాక ఇళ్ళల్లో వ్యర్ధాలను తడి మరియు పొడి వ్యర్ధాలుగా విభజించి సేకరించే కార్యక్రమాలను అధికంగా చేపట్టాలని సూచించారు.

అలాగే ఎన్.జి.ఓ.స్ తరపున మున్సిపల్ రేట్‌పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. పరంధామయ్య గారు మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను వాడకం నివారణకు ప్రతి పౌరుడూ తన బాధ్యతగా భా ంచాలని, సదరు షయంపై అందరూ ఐక్యతతో ముందుకు రావాలని, ముఖ్యంగా కాలుష్య నివారణా కేంద్రము వారు జి.ఓ ను తప్పనిసరిగా అమలయ్యే విధంగా చూడాలని అధికారులకసూచించారు.

అనంతరం ప్రొ. రత్తయ్యగారు మాట్లాడూతూ దుకాణాలలో ఇచ్చే పాలిథిన్ కవర్లకు బదులుగా స్వచ్ఛందంగా ఇళ్ళ నుండే జూట్ లేదా పేపరుతో తయారు చేసిన సంచులను తీసుకువెళ్ళే పద్ధతి ఉత్తమమైనదని, ఆ పద్ధతినే అందరూ అలవరుచుకునే విధంగా అవగాహన కల్పించాలని సమావేశం నందు తెలియజేశారు.

ఆసరా అధ్యక్షులైన శ్రీ ఏ. సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ సమావేశాలు ఏర్పాటు చేయడం కన్నా, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలుపరచే ధంగా చర్యలు ఉండాలని అధికారులను కోరారు. ఏ.సి.ల వలన చల్లదనం రావడమేకాదు, మనకు

తెలియకుండానే పర్యావరణ కాలుష్యం పెరుగుటకు కారకాలవుతున్నాయని, వాటి వాడకాన్ని తగ్గించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు

అలాగే అవగాహన అధ్యక్షులు శ్రీ.పి.ఎస్.మూర్తిగారు మాట్లాడుతూ కళ్యాణమండపాలలో భోజనాల విషయంలో ఎక్కువ మోతాదులో ప్లాస్టిక్ వినియోగం జరుగుతున్నదని, టేబుల్ పేపర్గా కూడా ప్లాస్టిక్ను నియోగిస్తున్నారని, ఇది భవిష్యత్తులో చాలా ప్రమాదకరంగా మారతాయని, అత్యంత ప్రమాదకరమైన కారకాలని, వాటిని నిషేధించాలని తెలియజేశారు. నగరంలో అన్నిరకాల వ్యాపార ప్రకటనలు పెద్దపెద్ద ఫ్లెక్సీల ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుటకు అవసరమైన ప్రకటనలను స్వచ్ఛందంగా పబ్లిష్ చేయుటకుగాను ఫ్లెక్సీల ఏజెన్సీల వారు ముందుకురావాలని సూచించారు.

ఆ సమావేశమునందు సుబ్బారావు గారు మాట్లాడుతూ పర్యావరణానికి పని కల్పించే విధంగా ఉండే ప్లాస్టిక్ ను నివారించడానికి మా అసోసియేషన్ వారు చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు.

ఈ సమవేశమునందు సీనియర్ సిటిజన్ సెక్రెటరి హనుమంతరావు గారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో గార్బేజిను విడదీసి రిసైక్లింగ్ జరిగేవిధంగా చూడాలని ప్రతి ఇంటి వద్ద ప్లాస్టిక్ విడదీసి డంపింగ్ చేయాలని, పండ్ల, కూరగాయల మార్కెట్ల దగ్గర ప్లాస్టక్ వాడిన వారిపై తగిన ఫైన్ వేయాలని సూచించారు.

ఈ సమావేశమనందు కిసాన్ ఇండియా ఫౌండేషన్ తరఫున శ్రీ కె.మురళీధర్ గారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఉండే ప్లాస్టిక్ క్యారి బ్యాగులను ఇంటి వద్దనుండి ప్రతి 15 రోజులకు ఒకసారి లేదా నెలకు ఒకసారి ప్లాస్టిక్ క్యారి బ్యాగులను సేకరించాలని సూచించినారు.

అనంతరం నగరపాలకసంస్థ డిప్యూటీ కమీషనరుగారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, ప్లాస్టిక్ వాడకం నిషేధానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని స్వచ్ఛంద సంస్థల వారిని కోరారు.

# MUNICIPAL CORPORATION, GUNTUR.

స్వచ్ఛంద సంస్థల వారి అభిప్రాయాల సేకరణాంతరం కమీషనరు శ్రీ.కె. సుధాకర్‌గారు సమావేశము నందు సదరు విషయంపై మాట్లాడుతూ ‘‘పర్యావరణ పరిరక్షణ’’ అందరి బాధ్యతని తెలియజేస్తూ, ఇందులో భాగంగా పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని మన గుంటూరు నగరపాలకసంస్థ తరపున నిరోధించాలని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భా స్తూ తమ వంతు కృషిని అందించాలని సమావేశం ద్వారా తెలియజేశారు.ప్లాస్టిక్ వాడకాన్ని అన్ని ప్రాంతాలలో ఒకేసారి కాకుండా, ముందుగా కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని ఆ ప్రాంతాలలో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేందుకు ఆ ప్రాంతాలలో ఉన్న ఎన్.జి.ఓ., వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల వారి సహాయ సహకారాలు తీసుకుంటూ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించుటకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

సదరు సమావేశము నందు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులైన ఎన్.జి.ఓ.స్ తరపున మున్సిపల్ రేట్‌పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. పరంధామయ్య, లోక్‌సత్తా తరపున శ్రీ నారాయణరెడ్డి, ప్రొ. రత్తయ్య, ఆసర అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి, అవగాహన తరపున శ్రీ పి.ఎస్. మూర్తి, కాంగ్రెస్‌పార్టీ తరపున మాధ , హోల్‌సేల్ వ్యాపారుల ప్రతినిధులు, డిప్యూటీ కమీషనరు శ్రీ కె. లక్ష్మినారాయణ, బయాలజిస్ట్ శ్రీ పి.నరసింహారావు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీ రవింద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.